ఇవిఎం, వివి ప్యాట్‌లకు పటిష్ట భద్రత

ప్రజాశక్తి - కాకినాడ

ఇవిఎం, వివిప్యాట్‌లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వద్ద ఉన్న ఇవిఎం, వివిప్యాట్ గోదాంను ఆయన రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ప్రతి నెల ఇవిఎం, వివిప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఎం.జగన్నాథం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేరుకున్న గ్రంథాలయాల సెస్

- రూ.43 కోట్లు పైనే బకాయిలు
- ఏళ్ల తరబడి పెండింగులో సెస్
- పాఠకులకు తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న గ్రంథాలయాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. సిబ్బంది కొరతతో పాటు ప్రధానంగా స్థానిక సంస్థల నుంచి సెస్ వసూలు సమస్య తీవ్రంగా వేధిస్తోంది. మొండి బకాయిలు పేరుకుపోయిన కారణంగా సిబ్బందికి తలనొప్పిగా మారింది.

జిల్లా కేంద్రం కాకినాడలో ఒక కేంద్ర గ్రంథాలయంతో పాటు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా 102 శాఖా గ్రంథాలయాలు, 14 గ్రామీణ గ్రంథాలయాలు, 145 పుస్తక నిక్షిప్త కేంద్రాల ద్వారా పాఠకులకు సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం వీటిలో సుమారు 14,54,930 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో వసతి సమస్యలతో కాకినాడలోని శ్రీనగర్ శాఖా గ్రంథాలయం, జగన్నాధపురం బాలల గ్రంథాలయం మూతపడ్డాయి. దీంతో మొత్తం 36 గ్రంథాలయాలకు గాను 34 గ్రంథాలయాలు పని చేస్తున్నాయి. అదనంగా 2 గ్రామ గ్రంథాలయాలు, 53 బుక్ డిపాజిట్ కేంద్రాలు పని చేస్తున్నాయి. ప్రతి రోజూ కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి సుమారు 200 మంది, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా మిగతా గ్రంథాలయ శాఖలకు దాదాపు 10 వేల మంది వరకూ పాఠకులు వస్తుంటారని అంచనా. 89,987 మంది డిపాజిట్ చేసిన సభ్యులున్నారు. ఏడాదికి 30 నుంచి 33 లక్షల మంది పాఠకులు గ్రంథాలయాలకు హాజరవుతున్నారు.

గుదిబండగా మారిన బకాయిలు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో కాకినాడ, రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలతో పాటు జిల్లాలోని పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీల నుంచి 2007 నుంచి 2023 వరకూ రూ.78,36,20,223 డిమాండ్ ఉండగా ఇప్పటి వరకూ రూ.39,70,53,915 వసూలు కాగా రూ.38,65,66,308 వసూలు కావాల్సి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.9,48,76,463 డిమాండ్‌కు గాను రూ.4,20,52,149 వసూలు కాగా రూ.5,28,24,314 బకాయిలు వసూలు కావాల్సి ఉంది. ఇందులో 2007 నుంచి ఇప్పటి వరకూ రాజమహేంద్రవరం, కాకినాడ నగర పాలక సంస్థల నుంచి రూ.25,49,41,526 బకాయి రావాల్సి ఉంది. అన్ని మున్సిపాలిటీల నుంచి రూ.2,38,47,626, పంచాయతీల నుంచి సుమారు రూ.1,60,60,1,470 బకాయిలు రావాలి. ఇలా ఏళ్ల తరబడి బకాయిలు పేరుకుపోవడంతో గ్రంథాలయాల నిర్వహణ కష్టంగా మారిందని గ్రంథాలయ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠకులు

సిబ్బంది కొరతతో ఇబ్బందులు

ఏళ్ల తరబడి ఖాళీ పోస్టులు భర్తీ చేయడం లేదు. దీంతో పలు గ్రంథాలయాల అభివృద్ధి కుంటుపడుతోంది. జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో మంజూరు పోస్టులు 204 వరకూ ఉన్నాయి. వీటిల్లో 62 మంది మాత్రమే శాశ్వత ఉద్యోగులుగా పని చేస్తున్నారు. 142 ఖాళీలున్నాయి. ఔట్ సోర్సింగ్ ద్వారా 37 మంది విధులు నిర్వహిస్తున్నారు. 56 మంది అదనపు సిబ్బందికి గానూ ఆయా పని చేస్తుండగా ఇంకా 50 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

కనీస సదుపాయాలు కరువు

పలు గ్రంథాలయాల్లో సదుపాయాల లేమితో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేకోట్ల మరుగుదొడ్డు, తాగునీటి సమస్య ఉంది. విద్యార్థులు, నిరుద్యోగులు విధిగా పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేవు. పలు భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. కాకినాడలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం శిథిలావస్థలో ఉండడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీని మరమ్మతులు కోసం ఇంజనీరింగ్ విభాగం రూ.1.20 కోట్లు అంచనా వేసినా నిధుల లేమితో సమస్య పరిష్కారం కావడం లేదు. సెస్ బకాయిలు వసూలు కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పాత భవనంలోనే గ్రంథాలయ నిర్వాహణ జరుగుతోంది. కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీల నుంచి పెండింగ్‌లో ఉన్న లైబ్రరీ సెస్ చెల్లింపులను అధికారులు విడుదల చేస్తే అన్ని సమస్యలకూ పరిష్కారం లభిస్తుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది.

ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా గెలిపించాలి

పిడిఎఫ్ అభ్యర్థి గోపిమూర్తి

ప్రజాశక్తి - కాకినాడ, నల్లజర్ల

డిసెంబర్ 5న జరుగనున్న తూర్పు పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతా ఓటును తనకు వేసి గెలిపించాలని పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపిమూర్తి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను శాసనమండలికి పంపిస్తే ఉపాధ్యాయ, అధ్యాపక, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల సమస్యల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతానని, ప్రజాసంఘాల ఉద్యమాల వాణిని మండలిలో వినిపిస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చరిత్రలో పిడిఎఫ్ ఎంఎల్‌సిల వారసుడిగా నిజాయితీగా, అభ్యుదయ విలువలకు కట్టుబడి, చిత్తశుద్ధి గా ప్రజాపక్షం వహిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవిచక్రవర్తి, జిల్లా అధ్యక్షులు కెవివి.నగేష్, అసోసియేట్ అధ్యక్షులు బి.నాగమణి, వివి.రమణ పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి బొర్రా గోపి మూర్తి అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలంలోని దూబచర్ల, నల్లజర్ల, అనంతపల్లి ఉన్నత పాఠశాలలను ఆయన గురుఆరం సందర్శించారు. షేక్ షాబ్జీ ఆశయ సాధనకు కట్టుబడి పని చేస్తూ ఉపాధ్యాయ సమస్యలపై రాజీ లేని పోరాటం కొనసాగిస్తానన్నారు. ఉపాధ్యాయ శిక్షణా తరగతులు ఉప విధంగానూ ఉపయోగపడకపోగా వారి ప్రాణాలను హరిస్తున్నాయన్నారు. ఉపాధ్యాయుల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా ఉన్న ఈ శిక్షణా తరగతులను రద్దు చేసి ఉపాధ్యాయులకు ఆన్‌లైన్‌లో, లేదా మరొక విధంగా శిక్షణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్, కార్యదర్శి సిహెచ్‌ఎస్‌ఎస్. మనోహర్ కుమార్, మండల అధ్యక్షుడు ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్. జిల్లా మాజీ కార్యదర్శి ఐవి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గోపిమూర్తి

రెండు నెలల వేతన బకాయిల విడుదల

తాత్కాలికంగా సమ్మె విరమించిన క్లాప్ డ్రైవర్లు

ప్రజాశక్తి - కాకినాడ

మూడు నెలల బకాయి జీతాల కోసం గత 35 రోజులుగా సమ్మె చేస్తున్న క్లాప్ వాహన డ్రైవర్లకు ఎట్టకేలకు అధికారులు రెండు నెలల బకాయి జీతాలను విడుదల చేశారు. దీంతో వారు చేపట్టిన సమ్మెను తాత్కాలికంగా విరమించారు. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ మాట్లాడుతూ జీతాలు వేయించినందుకు అధికారులకు, కాంట్రాక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన సమస్యలను భవిష్యత్తులో పరిష్కరించాలని కోరారు. సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కాంట్రాక్ట్ డ్రైవర్లకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలను చెల్లిస్తున్నారని, అదేరీతిలో క్లాప్ వాహన డ్రైవర్లకు కూడా చెల్లించాలని కోరారు. కట్ చేసుకున్న పిఎఫ్ సొమ్మును వెంటనే కార్మికులు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 7వ తేదీన జీతం పడేవిధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఇస్మాయిల్, శివశంకర్, కుమార్, రాజు, వెంకటేష్, దుర్గబాబు, శివ శ్రీను, రమణ, టి.శ్రీను పాల్గొన్నారు.

సమ్మె ముగింపు సందర్భంగా నినాదాలు చేస్తున్న కార్మికులు

జీడి పిక్కల ఫ్యాక్టరీ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

జీడిపిక్కల ఫ్యాక్టరీని తెరిపించాలని కోరుతూ కార్మికులు వినూత్న రీతిలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. పరిశ్రమ వద్ద జరుగుతున్న నిరసన శిబిరంలో కార్మికులు సాష్టాంగ నమస్కారం చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రత్తిపాడు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఫ్యాక్టరీని నమ్ముకుని పనిచేస్తున్న 409 మంది కార్మికులు ఫ్యాక్టరీని మూసేయడం వల్ల ఉపాధి కోల్పోయారన్నారు. ఉపాధి కోసం ఎక్కడకు పోవాలో తెలియని స్థితి కార్మికులు ఉన్నారని అన్నారు. గత 13 రోజులుగా పరాశ్రమ వద్ద కార్మికులు తమ ఆవేదనను వివిధ రూపాల్లో తెలియ చేసినా ప్రభుత్వం, అధికారులు, యాజమాన్యం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు. ఈ ఆందోళనకు సిఐటియు గొల్లప్రోలు మండల కార్యదర్శి ఓరుగంటి నందేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అనిశెట్టి వీరబాబు, కె చక్రధర్, ఎం.చంటి, సిహెచ్ గోవింద్, ఎస్.విజయలక్ష్మి, టి.దేవి, బి.అన్నపూర్ణ నాయకత్వం వహించారు.

సాష్టాంగ నమస్కారంతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

సిపిఎం మండల కన్వీనర్‌గా అప్పారెడ్డి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

సిపిఎం మండల కన్వీనర్‌గా గుర్రాల అప్పారెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం పార్టీ నాయకులు కె.నాగేశ్వరరావు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా బాధ్యులు ఎం.రాజశేఖర్, జి.బేబిరాణి, డి.శేషబాబ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్‌గా గుర్రాల అప్పారెడ్డితోపాటు, కమిటీ సభ్యులుగా కాళ్ల నాగేశ్వరరావు, సిహెచ్.సాంబశివకుమార్, గుర్రాల వెంకట సుబ్బారెడ్డి, అంగరవాసు, లక్ష్మి, జ్యోతి ఎంపికయ్యారు. మండలంలో ఉన్న సమస్యలు, ఇతర అంశాలపై చేసిన తీర్మాణాలను జనరల్ బాడీ సమావేశం ఆమోదించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు వేట నిషేధ భృతిని వెంటనే విడుదల చేయాలని, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, ఉచిత ఇసుక పాలసీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో వి.సత్యనారాయణ, ఎ.సుబ్రహ్మణ్యం, టి.గంగాధర, జి.వెంకటలక్ష్మి, మహాలక్ష్మి, నారాయణరెడ్డి, రాముడు పాల్గొన్నారు.

నూతన కమిటీతో సిపిఎం జిల్లా నాయకులు

పూలే పోరాటం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ వెనుకబడిన సామాజికవర్గాల హక్కులు, స్త్రీ విద్యా కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జిజిహెచ్ కూడలిలో ఉన్న పూలే విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే అంటరానివారికి, అట్టడుగు వర్గాల ప్రజలకు సాంఘీక న్యాయం, సమాన హక్కుల కోసం సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారని గుర్తు చేశారు. బాల్య వివాహాలు, సతీ సహగమనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి ఎం.లల్లి, బిసి కార్పొరేషన్ ఈడి ఎ.శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి డి.నాగార్జున, బిసి సంక్షేమ శాఖ సహాయ అధికారి ముత్యాల సుబ్బారావు, వసతి గృహ సంక్షేమ అధికారి గోవాల సతీష్, సిబ్బంది పాల్గొన్నారు. **తాళ్లరేవు** స్థానికంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వ్విర్తి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, మాజీ ఛైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోర్త రాజశేఖర్, వల్లు రాజబాబు, వ్యవసాయ శాఖ రిటైర్డ్ జెడి పెట్ల సూర్యనారాయణ రాజు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అత్తిలి బాబూరావు, నాని, బొంతు శ్రీనివాస్, బిటిఎ నాయకులు ఎలిపే నాగేశ్వరరావు, విఒఎల సంఘం అధ్యక్షులు కమిడి ఈశ్వరీబాయి, మాజీ సర్పంచ్ బర్రే లక్ష్మీనరసిహరాజు, మాజీ ఎంపిటిసి సభ్యులు బొంతు మోహన్, దుప్పి అదృష్టదీపుడు పాల్గొన్నారు. **కరప** స్థానిక పిహెచ్‌సి వద్ద గల పూలే విగ్రహానికి ఎంపిపి పెంకె శ్రీలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలు హక్కులు, విద్య, అంటరానితనం, కుల నిర్మూలనకు పూలే పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామారావు, మంచాల శ్రీనివాస్, ఎం.సత్తిబాబు, పితాని శ్రీను, వనం శ్రీనివాస్, శంకర్, భాస్కర్, తుట్టా ప్రసాద్, ఎం.శ్రీనివాస్, గోపి పాల్గొన్నారు. **ప్రత్తిపాడు** మండలంలోని ధర్మవరం గ్రామంలో పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి వైసిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **సామర్లకోట** మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పూలే విగ్రహానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణ టిడిపి ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బదుగు శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు అడబాల కుమార స్వామి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, బలుసు శ్రీనివాస్, నేతల హరిబాబు, సేపెని సురేష్, రెడ్డి లోవకుమారి, వీరభద్రరావు, నమ్మి శ్రీనివాసు, రెడ్డి వాసూాల్గొన్నారు.

పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

తాళ్లరేవులో పూలేకు నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

పోలి క్లినిక్‌లో అన్ని రకాల వైద్య సేవలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణంలో నూతనంగా ప్రారంభించిన స్టార్ డాక్టర్స్ మల్టీ స్పెషాలిటీ పోలి క్లినిక్‌లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పోలి క్లినిక్ సంస్థ డైరెక్టర్ మహమ్మద్ సల్మా బేగం అన్నారు. గురువారం ఆమె మీడి యాతో మాట్లాడుతూ పోలి క్లినిక్‌కు ప్రముఖ ఎముకల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వై.నాగేశ్వరరావు, డాక్టర్ పి.సతీష్‌చంద్రారెడ్డి, డాక్టర్ పి.మణికుమార్ ప్రతిరోజు ఒపి చూస్తారని తెలిపారు. కాకినాడ అపోలో నుంచి డాక్టర్ శివరామ గాంధీ, డాక్టర్ టి.వెంకటేశ్వరరావు, డాక్టర్ సిహెచ్ కరుణాకర్ రెడ్డి, డాక్టర్ వంశీ చైతన్య, డాక్టర్ వైఎస్‌విఆర్.కృష్ణ, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ ఎం.పావని కిరణ్మయి, డాక్టర్ ఎం.సుస్మిత, డాక్టర్ వివి.సత్యనారాయణ, డాక్టర్ ఎస్.అఖిల, డాక్టర్ బి.మనోజ్ఞ తదితర డాక్టర్లు ఈ పోలి క్లినిక్‌లో అందుబాటులో ఉంటారన్నారు. 24 గంటలూ ఒపి నిర్వహించబడుతుందన్నారు. అపాయింట్‌మెంట్ కోసం 8500878333, 8500678333 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చన్నారు. ఈ సేవలను పెద్దాపురం ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సల్మా బేగం విజ్ఞప్తి చేశారు.

వరి కోతలను వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట

వాతావరణ శాఖ సూచనలు మేరకు రైతులు వరి పంట కోతలను వాయిదా వేసుకోవాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రత్న ప్రశాంతి, మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ తుపాన్ ప్రభావంతో వర్షాలు అధికంగా పడే అవకాశం ఉందని, కావున రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలన్నారు. కోతలు కోసి కుప్పలు వేసిన రైతులు కుప్పలపై బరకాలను వేసుకోవాలన్నారు. పల్లపు ప్రాంతాల్లో ఉన్న ధాన్యం రాశులను మెరక ప్రాంతాల్లో తరలించి సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎడిఎ రత్నప్రశాంతి

ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్

ప్రజాశక్తి - కాజులూరు

ప్రమాదాల నివారణ కోసమే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని ఉప్పుమిల్లి శివారు గొప్పిరేవు వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పలువురు మద్యం సేవించడంతో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. యానం దాక్షారామ రహదారిలో నిత్యం పలు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో అనేకమంది క్షతగాత్రులు అవుతుండ డంతో ఈ ప్రమాదాలు నివారించడానికి వారానికి ఒకసారి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రోడ్లు, డ్రెయినేజీ పనుల పరిశీలన

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన సిసి రోడ్డు, డ్రెయినేజీ పనులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు అడపా వెంకటలక్ష్మి పరిశీలించారు. గురువారం మండలంలోని గండేపల్లి, మల్లేపల్లి గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా పశువుల షెడ్ల నిర్మాణం, సిసి రోడ్లు, డ్రెయినేజీ పనులను పరిశీలించారు. అలాగే గండేపల్లి గ్రామంలో పూడిక తీత పనులను ఆమె పరిశీలించారు. కూలీలకు కనీస వేతనం రూ.300 వచ్చేలా కొలతల ప్రకారం పనులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎపిఒ ఆర్.గంగాభవాని, ఇసి పి.రమేష్, సాంకేతి సహాయకులు శ్రీనుబాబు, శ్రీను పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ సేవా సమితి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని లింగంపర్తి గ్రామానికి చెందిన చలపరెడ్డి రాజబాబు హైదరాబాదులో గుడి నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. రాజబాబు వైద్యం నిమిత్తం రూ.20 లక్షలు అవసరం కావడంతో కుటుంబ సభ్యులు దాతలు సహకారం కోరారు. ఈ నేపథ్యంలోనే ఏలేశ్వరం డొక్కా సీతమ్మ సేవా సమితి సభ్యులు గురువారం కార్మికుని కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కుర్ర గోవింద్, మెలిపాక నాగేంద్ర, నడికట్ల వెంకన్న, సిరిబోలు వీరబాబు, సిరిపుడ్ కృష్ణ, ముప్పనశెట్టి శ్రీను, మోటిపల్లి సూరిబాబు, కోరుకొండ సాయి, బుజ్జి పాల్గొన్నారు.

8న సాగు నీటి సంఘాల ఎన్నికలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

డిసెంబర్ 8వ తేదీన సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ జి.చిన్నారావు తెలిపారు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని 6 సాగునీటి వినియోగదారుల సంఘాలకు 8వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. 5వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు.

కార్టూ'నిజం'



నేడు పలు గ్రామాలకు విద్యుత్ నిలుపుదల

హాస్టల్ విద్యార్థులకు రగ్గుల పంపిణీ

ప్రజాశక్తి వార్తకు మాజీ ఎంపీ స్పందన

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక బిసి కళాశాల హాస్టల్ విద్యార్థులకు మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ రగ్గులు పంపిణీ చేశారు. మంగళవారం ప్రజాశక్తిలో 'వణుకుతున్న సంక్షేమం' పేరుతో వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. నేషనల్ ఒప్రెస్డ్ క్లాసెస్ (ఎన్ఒసి) ట్రస్ట్ ద్వారా వసతి గృహం విద్యార్థులకు రగ్గులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు ప్రతిరోజు ప్రజాశక్తి పేపర్ చదివే అలవాటు ఉందన్నారు. ప్రజా సమస్యలు, ఇబ్బందుల మీద ప్రచురించే పేపర్లు తక్కువైపోతున్నాయన్నారు. అనేకమంది సంక్షేమ హాస్టల్‌లో చదివి ఎన్నో ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. ఈ ఏడాది చలిగాలులు ఎక్కువ ఉన్నాయని, రెండు రోజుల క్రితం ప్రజాశక్తిలో సంక్షేమ హాస్టల్ లో వణుకుతున్న విద్యార్థులు వార్తను చూసి తాను చలించిపోయానన్నారు. తన ట్రస్ట్ ద్వార రూ లక్ష రూపాయల విలువ చేసే రగ్గులు కొని జిల్లాలో ఉన్న వివిధ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు అందించాలని అనుకున్నానని అన్నారు. అందులో భాగంగానే స్థానిక బిసి కళాశాల బాలుర వసతి గృహంలో విద్యార్థులకు రగ్గులు అందజేశామన్నారు. ఉద్యోగ సంఘాలు ప్రతిదీ ప్రభుత్వానిదే బాధ్యత అనుకోకుండా సంక్షేమ హాస్టల్‌లో చదువుతున్న పిల్లలు మన పిల్లల్లాగే భావించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. పవన్ కళ్యాణ్ స్థానిక శాసనసభ్యులుగా ఉన్నారు కాబట్టి తాను ఇక్కడికి రాలేదని పేపర్లో వచ్చిన వార్తను చూసి మాత్రమే తాను ఇక్కడకు వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో హర్షకుమార్ తయుడు శ్రీరాజ్, ఎపి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు, బిఎస్‌పి పిఠాపురం ఇన్‌ఛార్జ్ ఖండవల్లి లోవరాజు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు వై.సుబ్రమణ్యం, దారా వెంకట రావు, ముంజవరపు కృపానందం, మల్లం అంబేద్కర్ యూత్ సభ్యులు, హాస్టల్ వార్డెన్ కల్పన, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సిద్దు, ప్రకాష్, ఈశ్వర్, రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రగ్గులు అందజేస్తున్న మాజీ ఎంపీ హర్షకుమార్

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి రఘువీర్‌విష్ణు

అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన పొందడం ద్వారా సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చునని డిఎస్‌పి రఘువీర్ విష్ణు, కాకినాడ రూరల్ సిఐ చైతన్యకృష్ణ అన్నారు. గురువారం పటవల పైడా ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిజిటల్ అరెస్ట్, పలు ఆర్థిక నేరాలు, ఎంప్లాయిమెంట్, కెవైసి ఫ్రాడ్ వంటి అంశాలపై అవగాహన కలిగించారు. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన ఎఐ టెక్నాలజీ వంటి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి చేస్తున్న నేరాలకు మోసపోతే 1930 నెంబర్‌కు ఫోన్ చేస్తే మీరిచ్చిన సమాచారం ఆధారంగా కేసు నమోదు చేస్తామని తెలిపారు. మీ బ్యాంక్ ఖాతా నుంచి నగదు మోసానికి గురైందని తెలియగానే 24 గంటల్లో, ఏ అకౌంట్‌కి నగదు జమ అయ్యిందో ఆ అకౌంట్ ను ఫ్రీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సూర్యప్రకాష్, కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ, అధ్యాపకులు రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

8 మంది మద్యం, సారా విక్రేతల బైండోవర్

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న 8 మందిని బైండోవర్ చేసినట్లు దేవరపల్లి ఎక్సైజ్ సిఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. బెల్ట్ షాపుల ద్వారా మద్యం, సారా అమ్మకాలు నిర్వహిస్తున్న 8 మందిపై కేసు నమోదు చేసి తహశీల్దారు కె.అజయ్ బాబు ముందు బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు. ఎక్సైజ్ ఎస్ఐ ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఆరు తాటకిళ్లు దగ్ధం

ప్రజాశక్తి - అయినవిల్లి

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించడంతో ఆరు తాటకిళు దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో ఆరు కుటుంబాలు వారు నిరాశ్రయులయ్యారు ఈ ఘటన అయినవిల్లి మండలంలోని చింతనలంక గ్రామం జంభావపేటలో గురువారం చోటుచేసుకుంది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొన్ని రోజులగా చింతనలంక గ్రామంలోని జంభావపేటలో తాటకిళ్లకు అనుకోని ఉన్న విద్యుత్ స్తంభం పక్క ఒరిగిందని తెలిపారు. దీనిపై ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని దీని వల్లే షార్ట్ సర్క్యూటై తాటాకిళ్లకు మంటలు వ్యాపించాయన్నారు. అయితే అగ్నిమాపక సిబ్బంది మంటల ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఈదురు గాలులతో మంటలు అధికంగా వ్యాపించాయని సుమారు రూ.25 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని తహశీల్దార్ నాగలక్ష్మమ్మ పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడారు .

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం, రౌతులపూడి

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బొర్రంపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రౌతులపూడి మండలంలోని ఎస్.పైడిపాలలో సారాబటీలపై తుని ఎక్సైజ్ ఎస్ఐ శాస్త్రి, సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 2800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు.

కొట్లాటలో వ్యక్తి కి గాయాలు

ప్రజాశక్తి - కాట్రేనికోన

అతి సమస్యాత్మకమైన తీరప్రాంత మత్స్యకార గ్రామం పల్లంలో కొట్లాట జరిగింది. ఈ కొట్లాటలో మల్లాడి కొండరాజు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ కొట్లాట మద్యం మత్తులో జరిగి ఉండవచ్చని అంచనా. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని స్థానిక ఎస్ఐ అవినాష్ హెచ్చరిస్తున్నారు. గ్రామంలోని ప్రజలు రెండురోజుల క్రితం అన్నవరం పాదయాత్రకు వెళ్లారు. ఇటువంటి సమయంలో కొట్లాట జరిగి ఒక వ్యక్తికి గాయాలు కావడంతో స్థానికులు అయోమయానికి గురయ్యారు.

సమస్యలపై ఎంఎల్‌ఎకు 104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి - కాకినాడ

సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగులు గురువారం కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబుకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకు సకాలంలో వేతనాలను చెల్లించాలన్నారు. 04 వైద్య సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించాలన్నారు. 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఇఒలకు జిఒ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్‌ను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలన్నారు. డిఎస్‌సి ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలని, యాజమాన్యం నుంచి రావాల్సిన ఇతర బకాయిలు చెల్లించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.త్రిమూర్తులు, కోశాధికారి సిహెచ్ శ్రీనివాసు దేవా, ఎస్‌కె.ఖలీశా తదితరులు పాల్గొన్నారు. సిఐటియు కాకినాడ నగర నాయకులు పి.వీరబాబు ఉద్యోగులకు మద్దతు తెలిపారు.

సత్యదేవుని దర్శించుకున్న కమిషనర్ సత్యనారాయణ

ప్రజాశక్తి - శంఖవరం

రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ అన్నవరం సత్యదేవుడిని గురువారం దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం ఇఒ వేంద్ర త్రినాథరావు ఆధ్వర్యంలో ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ సత్యనారాయణ సత్యదేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కమిషనర్‌కు స్వామివారి జ్ఞాపికను, ప్రసాదాన్ని ఇఒ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు వడ్డీ రాయితీతో రుణాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులకు వడ్డీ రాయితీతో రుణాలు అందజేస్తున్నట్లు మెప్మా సిఎంఎం భ్రమరాంబ అన్నారు. గురువారం స్థానిక చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో వీధి వ్యాపారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఈ రుణాలపై 7 శాతం వడ్డీ రాయితీ ఉంటుందని తెలిపారు. వారం రోజులు పాటు సామాజిక ఆర్థిక ప్రొఫైల్స్, కేంద్ర సామాజిక భద్రత పథకాలకు సంబంధించి వీధి వ్యాపారులను, వారి కుటుంబ సభ్యుల నమోదు ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారి వ్యాపారాలకు సంబంధించి డిజిటల్ లావాదేవీలు జరిగేలా మొబైల్ యాప్ డౌన్లోడ్ చేయిస్తున్నట్లు వివరించారు. వ్యాపార స్థాయిని బట్టి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకూ రుణ సదుపాయం ఉంటుందన్నారు. ఈ రుణ సదుపాయాన్ని వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఒలు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

అవయవ దానంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - కాకినాడ

సదస్సులో మాట్లాడుతున్న నిర్వాహకులు

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ డివి.రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ అవయవదానంపై అవగాహన సదస్సును నిర్వహించారు. గురు వారం జరిగిన ఈ సదస్సులో డాక్టర్ డివి.రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రామస్వరూప్ జవహర్, ప్రముఖ సంఘ సేవకులు, ఆర్గాన్ డొనేషన్ పిఆర్ఓ పాలడుగు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఆదిత్య స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపల్ ఎండి షాహిద్దీన్ మాట్లాడుతూ మన అవయవాలు మరొకరికి జీవితాన్ని ఇస్తుంటే అంతకంటే ఆనందం మరొకటి ఉండదని అన్నారు. రక్తదానం, నేత్రదానం పట్ల ప్రజలలో అవగాహన ఉన్నదని, ప్రస్తుతం అవయవ దానంపై అవగాహన కలిగించడం గొప్ప పరిణామమని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ డివి.రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. స్నేహ హాస్పిటల్ డాక్టర్ జవహర్ మాట్లాడుతూ తోటివారికి సాయం చేయడంలో ఆనందం ఉంటుందన్నారు. మానసికంగా ధృఢంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మరణించిన తర్వాత మానవ శరీరం వృధా కాకూడదని, శరీరంలో పనికివచ్చే అవయవాలు దానం చేయాలనే ఆలోచన అందరిలో కలగాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ ఎన్. సుగుణ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జట్ల గణేష్, ఎంబిఎ విభాగాధిపతి పి.గంగాధర్, ఎన్ఎస్ఎస్ పిఒ టి.తేజేశ్వరరావు, బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - కాజులూరు

పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని డివైఇఒ ఎం.వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం స్థానిక ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యహ్న బోజనంను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. 10వ తరగతి విద్యార్థులను మోటివేట్ చేయడమే కాకుండా వారికి అన్ని సబ్జక్ట్‌లలో కీలకాంశాలను బోధించారు. పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన చక్కని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించిన హెచ్ఎం పంపన కృష్ణమూర్తిని అభినందించారు. పదవ తరగతి పరీక్షలలో గత సంవత్సరం వలెనే ఉత్తమ ఫలితాలను సాధించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రతీ ఒక్క విద్యార్థి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటడంతోపాటు వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు.

ముమ్మరంగా టిడిపి సభ్యత్వాలు

ప్రజాశక్తి - కాజులూరు, గొల్లప్రోలు, పెదపూడి

కాజులూరులో సభ్యతం నమోదులో టిడిపి నాయకులు

మండలంలోని శీల, ఆర్యవటం గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ గురువారం ముమ్మరంగా సాగిందని శీల గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ తెలిపారు. ఆయా గ్రామాల్లో సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకోవడం ద్వారా రూ.5 లక్షల బీమా సౌకర్యం పొందవచ్చునని అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు పెద్దఎత్తున టిడిపి సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ పరిశీలకులు వాసంశెట్టి బాల, కోట తాతబ్బాయి చందాల బాబి, ఆదిమూలం సాయి మణికంత, దడాల సాయిరాం, గుండెబోగులు మణికంత తదితరులు పాల్గొన్నారు. గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ రూ.100లతో టిడిపి సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద బీమా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ శీరం మాణిక్యం, నాయకులు దొమ్మేటి మనోహర్, బాసా సత్యనారాయణ, దువ్వ తాతాజీ పాల్గొన్నారు. పెదపూడి మండలం పుట్టకొండలో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. అనపర్తి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు జుత్తుక సూర్యకుమారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు నారాయణరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు కేత సత్యనారాయణ, తెలుగు మహిళ సత్యవతి, కేత శ్రీనివాస్ పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ విజేతకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి - కాకినాడ

పవర్ లిఫ్టంగ్ విజేతను అభినందిస్తున్న కలెక్టర్

ఆలిండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ విజేత మందపల్లి శ్రీనివాసరావును గురువారం కలెక్టర్ షాన్ మోహన్ అభినందించారు. ఈ నెల 21నుంచి 23 వరకూ పంజాబ్‌లో జరిగిన ఆలిండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆర్‌టిసి కాకినాడ డిపో కార్మికుడు శ్రీనివాసరావు 450 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాదించారు. వచ్చే ఏడాది జనవరిలో బెంగుళూరులో జరగబోయే వరల్డ్ వైడ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన శ్రీనివాసరావు గురువారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసకుమార్‌తో కలిసి కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ స్థాయిలో కాకినాడ జిల్లాకు గుర్తింపు తిసుకువచ్చిన శ్రీనివాసరావును కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి మన దేశానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

కల్వర్టు మరమ్మతు పనులు ప్రారంభం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - పెద్దాపురం

కల్వర్టుకు మరమ్మతు పనులు

స్థానిక రామారావు పేట ప్రధాన వీధిలో కప్పు రాయి కూలిపోయి ప్రమాదకరంగా మారిన కల్వర్టుకు అధికారులు మరమ్మతు పనులను గురువారం ప్రారంభించారు. ఈనెల 27వ తేదీన 'ప్రమాదకరంగా కల్వర్టు' అనే శీర్షికతో ప్రజాశక్తి స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను వెలుగులోకి తీసుకొచ్చింది. దీనిపై స్పందించిన మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ జీవప్రసాద్ కల్వర్టును పరిశీలించారు. తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. దీంతో సిబ్బంది మరమ్మతు పనులను చేపట్టారు.

ప్రతి ఒక్కరూ సెన్సస్ రిజిస్టర్ కలిగి ఉండాలి

ప్రజాశక్తి -జగ్గంపేట

ప్రతీ ఒక్కరూ సెన్సార్ రిజిస్టర్ కలిగి ఉండాలని డిఇఒ పి.రమేష్ అన్నారు. గురువారం స్థానిక కాపు కళ్యాణ మండపం వద్ద ఎస్‌జిబిఎస్ ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సెన్సస్ రిజిస్టర్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, పూర్తి సమాచారంతో అపార్ కి అనుకూలంగా రికార్డ్స్ కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు పుట్టిన తేదీ, సర్టిఫికేట్ తదితర సమాచారంతో పూర్తిగా కలిగుండాలన్నారు. వచ్చే విద్యా సంస్థల పాఠశాల సంఖ్య పెరగాలి అన్నారు. ముఖ్యంగా 5వ తరగతి విద్యార్థులకు చదవడం రాయడం రావాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ ప్రభాకర్ శర్మ, స్థానిక ఎంఇఒ స్వామి, గండేపల్లి ఎంఇఒ నాయక్, యుటిఎఫ్ నాయకులు పివివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

అవసరార్ధులను ఆదుకోవడం అందరి బాధ్యత

ప్రజాశక్తి - కాకినాడ

అవసరార్ధులను ఆదుకోవడం అందరి బాధ్యత అని రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ బాదం బాలకృష్ణ అన్నారు. గురువారం కాకినాడ లయన్స్ క్లబ్ హాల్లో ట్రస్ట్ ద్వారా ఎంపిక చేసిన 110 మంది అవసరార్ధులకు కళ్ళజోళ్లు, దుస్తులను రెడ్ కాన్వెంట్ పూర్వపు విద్యార్థి, డి.జగన్నాథరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైన వారిని ఆదుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివి.రామ్‌చరణ్, రెడ్నం రమణమూర్తి పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని సిఐ కె.క్రాంతికుమార్ అన్నారు. గురువారం మండలంలోని రాయ భూపాలపట్నంలోని జడ్‌పి హైస్కూల్లో ఎస్ఐ మౌనిక అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సత్ప్రవర్తన ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఈ సదస్సులో ఉపాధ్యాయులు ఎన్ఎస్ఎన్.మూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేశ రక్షణలో సాయుధ దళాలు కీలకం

ప్రజాశక్తి - కాకినాడ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

దేశ రక్షణలో సాయుధ దళాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో సాయుధ దళాల పతాక దినోత్సవ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రతి ఏడాది డిసెంబరు 7న నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాయుధ దళాలు దేశ రక్షణ కొరకు అహర్నిశలు కృషి చేస్తాయని, అనునిత్యం మన భద్రతను, దేశ క్షేమానికి సంబంధించి నిరంతరం పోరాటం చేస్తుంటారని అన్నారు. మాజీ సైనికులు, యుద్ధ వితంతువులు సంక్షేమం కోసం ఫ్లాగ్ డే సందర్భంగా అందించే విరాళాలు ఒక మంచి కార్యక్రమం కోసం సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందన్నారు. విరాళాలు అందచేసే వ్యక్తులు సంస్థలు, జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయం పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జడ్‌పి శాఖ, కాకినాడ బ్రాంచ్‌లోని ఖాతా సంఖ్య 62064060623 ఐఎఫ్ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్0020974 నేరుగా జమ చేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ విరాళాలు అందచేసే వారికి ఆదాయం పన్ను నుంచి మినహాయింపులు వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక నగర పంచాయతీ పరిధిలో ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ టెక్నికల్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. స్రవంతి ఆగ్రోస్ పురుగుమందుల దుకాణంలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను తనిఖీ చేసి పలు అవకతవకలు ఉన్నట్టుగా గుర్తించారు. స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్‌ల్లో వ్యత్యాసం ఉన్నట్టు నిర్ధారించారు. దీనిపై సంబంధిత దుకాణం దారు యొక్క లైసెన్సును తాత్కాలికంగా రద్దు చేసినట్లు పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి.స్వాతి తెలిపారు. రైతులు పురుగుమందులు కొనేటప్పుడు కాలం చెల్లిన మందులు తీసుకోరాదని, రైతులు కొన్న ప్రతి మందుకి బిల్లు తీసుకోవాలని, ఎరువుల దుకాణా దార్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ అధికారులు గాయత్రి దేవి, విజయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి కెవివి.సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి' సోషల్ ఆడిట్‌పై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఎంపిడిఒ శ్రీలలిత అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ ఎపిఒ సుధీర్ అధ్యక్షతన జరిగిన సోషల్ ఆడిట్ సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి అంశంపై సునిశితంగా సోషల్ ఆడిట్ నిర్వహించాలన్నారు. అన్ని విభాగాల వారు సమన్వయంతో ఈ ఆడిట్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం జెఇ సతీష్, ఇఒపిఆర్‌డి రమణ, కార్యాలయ ఎఒ సత్యనారాయణమూర్తి, ఎస్‌ఆర్‌పి పి.సింహాద్రి పాల్గొన్నారు.

నేటి నుంచి పరిశ్రమలపై సర్వే

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో ఉన్న పరిశ్రమలపై ఈనెల 29వ తేదీ నుంచి సర్వే నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి తెలిపారు. గురువారం స్థానిక మెప్మా కార్యాలయంలో పట్టణ పరిధిలోని సచివాలయాల కార్యదర్శులు, సిబ్బందికి సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన అన్ని అంశాలపై ఈ సర్వే నిర్వహించాలన్నారు. ఈ సర్వేకు సంబంధించిన విధి విధానాలను ఆమె వివరించారు. ఇప్పటికే పట్టణ పరిధిలో ఉన్న పరిశ్రమలు, నిర్మాణంలో ఉన్న పరిశ్రమలు, వాటికి అవసరమైన సాంకేతికత, ఆర్థిక, ముడిసరుకు, తయారైన సరుకుల అమ్మకాల వంటి అవసరాల అంశాలను క్షుణ్ణంగా తెలుసుకుని నమోదు చేయాలన్నారు. అలాగే కొత్తగా పరిశ్రమల రంగంలోకి అడుగుపెట్టాలనుకుంటున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి వారి వివరాలు, వారు పెట్టబోయే పరిశ్రమల కు అవసరమైన మానవ, సాంకేతిక, ఆర్థిక, ముడి సరుకు, ఇతర వనరులు తదితర అంశాల సమాచారమంతా సర్వే రిపోర్టులో నమోదు చేయాలన్నారు.

అక్రమ రవాణాదారులపై చర్యలు శూన్యం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ పోర్టు ద్వారా అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని సరఫరా చేస్తున్న రవాణాదారులపై చర్యలు తీసుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం అవుతుందని పౌర సంక్షేమ సంగం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటనను విడుదల చేశారు. విదేశాలకు పిడిఎస్ బియ్యం యథేచ్ఛగా ఎగుమతులు జరుగుతున్నట్లు కూటమి ప్రభుత్వం గుర్తించినా అందుకు కారకులపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శంచారు. తనిఖీలు చేస్తున్నట్లు ప్రకటనలకే అధికారుల తీరు కన్పిస్తుందన్నారు. పోర్టు మాదకద్రవ్యాలకు, పిడిఎస్ బియ్యం అక్రమ ఎగుమతులకు కేంద్రంగా మారిందని ఆరోపించారు. పోర్టు ప్రతిష్టకు కలిగిన భంగపాటును సరిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

తహశీల్దార్‌కు సమస్యను వివరిస్తున్న రైతులు

విమానాశ్రయానికి భూములు ఇచ్చేది లేదు

తహశీల్దార్‌కి స్పష్టం చేసిన రైతులు

ప్రజాశక్తి - తొండంగి

మండలంలోని బెండపూడి వద్ద ప్రభుత్వం నిర్మించి తలపెట్టే ప్రతిపాదిత విమానాశ్రయానికి భూములు ఇచ్చేది లేదని తహశీల్దార్ మురార్జీకి అన్నవరం, గన్నవూడి, చెన్నయ్‌పాలెంకు చెందిన రైతులు స్పష్టం చేవారు. ఇటీవల వారు అమరావతిలోని మంగళగిరికి వెళ్లి కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, పట్టాభికి తమ భూముల్లో విమానాశ్రయం కట్టొద్దని వినతిపత్రం అందించిన సంగతి విధితమే. దీనిపై రైతుల వినతిని పరిశీలించాలని రిఫరెన్స్ లేఖను తహశీల్దార్‌కు అందింది. దీంతో తహశీల్దార్ మురార్జీ సంబంధిత రైతులను కార్యాలయానికి పిలిపించి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ విమానాశ్రయాన్ని వేరే ప్రాంతానికి తరలించాలన్నారు. ఇప్పటికే పోలవరం, పుష్కర కాలువలు, జాతీయ రహదారులకు తమ భూములు చాలా కోల్పోయామని తెలిపారు. ఉన్న కొద్దిపాటి భూములను ఇవ్వలేమని రైతులందరూ ముక్తకంఠంతో తెలిపారు దీనిపై తహశీల్దార్ మాట్లాడుతూ విమానాశ్రయం కోసం ప్రభుత్వం నుంచి ఇంతవరకూ ఎటువంటి ఆదేశాలు అందలేదని, అయినప్పటికీ రైతులు అభిప్రాయాన్ని ప్రభుత్వానికి పంపిస్తానని తెలిపారు.

మొక్కుబడిగా గోతుల పూడ్చివేత

ప్రజాశక్తి - యానాం

రోడ్డుపై తేలుతున్న కంకర రాళ్లు

యానాం పట్టణంలో గ్యాస్ పైపులైన్ కు సంబంధించి పలు చోట్ల ఇటీవల తవ్విన గోతులను మొక్కుబడిగా పూడ్చారు. బస్ కాంప్లెక్స్‌కు వెళ్లే రోడ్డులో గొలగాబత్తుల వారివీధి మలుపు వద్ద పైపులైన్ కోసం పెద్ద గుంత తవ్వారు. అయితే ఆ గుంతను తూతూమంత్రంగా పూడ్చి చేతులు దులుపుకున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. రోడ్డుపైన కంకరరాళ్లు వేసి వదిలేశారని, దీనివల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అలాగే స్థానిక ద్రాక్షారామ రోడ్డులో గుంతను ఇదేరీతిలో పూడ్చడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - గొల్లప్రోలు, సామర్లకోట

ప్రజలు బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాల్యవివాహాల నిరోధక చట్టం, కిశోర వికాసం విషయాలపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ కెవివి.సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ పి.రవికుమార్, సిడిపిఒ సిహెచ్.దుర్గాదేవి, వైద్యులు డాక్టర్ రామ్‌కుమార్, ఎస్ఐ పి.రామకృష్ణ మాట్లాడారు. తల్లిదండ్రులు లేని లేని బాలలను గుర్తించాలన్నారు. వారిని సంరక్షించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లోని బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బాలలకు ఎటువంటి సమస్యలు వచ్చినా పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సన్యాసిరావు, శ్రీనివాస్ కిషోర్ బాల్యవివాహాలు, బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం కోసం వివరించారు. అలాగే సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ, మానవహారం నిర్వహించారు. వేట్లపాలెం జడ్‌పి హైస్కూల్ హెచ్ఎం అనురాధ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. బాలికలను చదివించాలని, బాల్యవివాహాలు అరికట్టాలని, మేము బాలికలమని వధువులము కాదని, బాలికలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఫాతిమా, మహాలక్ష్మి, తులసి, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికలపై శిక్షణ

ప్రజాశక్తి - కాజులూరు

నీటి సంఘాల ఎన్నికలపై అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎల్.శివకుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 8వ తేదీన మండలంలోని 10 నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో నీటి సంఘానికి ఒక అధికారిని నియమించినట్లు చెప్పారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అశోక్, ఆర్ అండ్ బి ఎఇ లక్ష్మీప్రసన్న, పంచాయతీరాజ్ జెఇ శంకర్, మండల పరిషత్ కార్యాలయ ఎఒ నాగేశ్వరశర్మ పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే కూటమి ప్రభుత్వం అమలు చేయాలని వైసిపి నాయకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ధర్మవరం, రాచపల్లి, పెద్దిపాలెం, తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చి 6 నెలలు కావుస్తున్నా వాటిని అమలు చేయడంలో విఫలం అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవర రమేష్, దేవర లక్ష్మణ్, మంతెన బాజ్జి పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎంఇపై శిక్షణ

ప్రజాశక్తి - గండేపల్లి

ఎంఎస్‌ఎంఇ ఉపయోగంపై శిక్షణా కార్యక్రమం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఎంఎస్‌ఎంఇ యాప్ ఆవశ్యకతను ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామ్‌ప్రసాద్ స్క్రీన్‌పై వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కె.చంద్రశేఖర్, ఇంజనీరింగ్, డిజిటల్, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి - పెదపూడి

కోదండ రామచంద్రమూర్తి పుష్కరిణీ బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ ఇన్‌ఛార్జ్ రజనీ దీదీ, కృష్ణవేణి, సుశీల, చంద్రకళ, శివ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

I, **JAGADEESWARA RAO KADARI**, S/o. **VENKATRAO**, age 39 yrs R/o D.No. 6-121, karakuduru (v), Pedapudi (M), Kakinada Dist, A.P . I submit that I did Secondary School Education (10th class) in that certificate my father name was wrongly mentioned as **VENAKTARAO** in the place of **VENKATRAO.** I do here by declare and confirm that originally my father name is **KADARI VENKATRAO** as per my father Aadhar card Aadhar no (2199 1084 5099) so the concerned authorities consider my Affidavit and allowed my father name as **KADARI VENKATRAO.** As per Affidavit dated 19.11.24

CHANGE OF NAME AND DATE OF BIRTH

I, NO.2620253A RANK **LNK** NAME **BOKAM SRINIVASA RAO,** Village - Yellamilli Post - Nayakampalli, State - Andhra Pradesh District. Kakinada Pin - 533 437, Declare that my mother have change her name from **BOKAM CHELLAYAMA** To **BOKAM CHELLAYAMMA** and her date of birth **04.03.1964** To **01.01. 1971** Due to wrong name and date of birth recorded in my army service record.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 1861/2023
A.S.S.R. No. 9328/2023

Between:
1. Gudala Dyva Krupa Vathasalyam
2. Nelapudi Sundararao
...Petitioners/ Appellants
AND
Kummaripurugu Manasa and Others
...Respondents

1st Respondent:
Kummaripurugu Manasa, D/o. Venkata Ramanarao, W/o. Jagan Venkatesh, Hindu, aged ..... years, House wife, R/o. Flat No. C/304, Dream House Apartments, C.D.C. Land mark behind RTO Office, Chikhali Pradhikarr, Purna Nagar, Puna City, Maharastra State, Presently residing at C/o. Kummaripurugu Venkata Ramanrao, Door No. 32-1/39, K.V.R.Swami Road, Rajahmundry.

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 20-12-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **కె.హనుమంతరావు**
26-11-2024 అడ్వకేట్, రాజమండ్రి

In the Court of the Principal Senior Civil Judge at Rajamahendravaram
Creditor I.P. No. 40/2024

Between:
Medapathi Veera Venkata Satyanarayana Reddy ***...Petitioner***
AND
Potula Veera Venkata Srinivas Kumar and Others ***...Respondents***

To:
Respondents:
1) Potula Veera Venkata Srinivas, S/o. P.Jaganadha Rao, Hindu, aged 54 years, Occ: Teacher, D.No. 24-11-6/2, Weavers Colony, Racharla vari Veedhi, Rajamahendravaram, E.G.Dist.,
2) Potula Ravi Sai Akhil, S/o. Potula Veera Venkata Srinivas Kumar, Hindu, aged 25 years, Occ: Private Employee, D.No. 24-11-6/2, Weavers Colony, Racharlavari Veedhi, Rajamahendravaram, E.G.Dist.,
3) Potula Sai Dheeraj @ Dheeraj, S/o. Potula Veera Venkata Srinivas Kumar, Hindu, aged 24 years, Private Employee, D.No. 24-11-6/2, Weavers Colony, Racharlavari Veedhi, Rajamahendravaram, E.G.Dist.,
4) Thamma Veera Venkata Lokesh, S/o. T.Veera Venkateswara Rao, aged 28 years, Occ: Business, R/o. D.No. 58-24-12, Sanjeeva Nagar, Rajamahendravaram, E.G.Dist.,

పై నెంబరు I.P. పిటిషన్‌లో 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేసి 1 to 3 రెస్పాండెంట్స్ 4వ రెస్పాండెంటు పేరున ది. 25-7-2024వ తేదీన రాజమహేంద్రవరం సబ్ రిజిస్ట్రారులో రిజిష్ట్రీ కాబడిన దస్తావేజు నెం. 19950/2024 ను రద్దుచేయమని కోరుతూ మరియు ఇతర పరిహారము నిమిత్తం పై కోర్టు వారి ఎదుట పై నెంబరు I.P. పిటిషన్‌ను పిటిషనరు దాఖలు చేసియున్నారు. పై నెంబరు I.P. **ది. 13-12-2024 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE

East Godavari District, Rajamahendravaram Sub Registrar Office, Rajamahendravaram, Rajamahendravaram Urban Mandal, Rajamahendravaram Municipal Corporation Area, Revenue Ward No. 12, Weavers Colony, Survey No. 95/1, L.P. No. 22/48, on the name of "Duvvuri Chenetha Parisramika Nagar" layout, Plot No. 269, Extent of 133.33 square yards, House No. 24-11-6/2, bearing Assessment No. 10640191371, G+1 RCC building is situated within the following boundaries.

EAST: 40.0 feet Yarra Bhasavaraju's Plot No. 270 property. **WEST:** 40.0 feet Plot No. 268 site. **NORTH:** 30.0 feet Plot No. 249 site. **SOUTH:** 30.0 feet plan road.
Property situated within the above boundaries with all kinds of easementary rights etc.,

మేడపాటి రామారెడ్డి, అడ్వకేట్
డోర్ నెం. 23-7-7/1, దుగ్గిరాలవారి వీధి
కాకినాడ, సెల్: 90594 29999

In the Court of the IV Addl. District Judge, Kakinada
E.P. 6/2023 in **O.S. 121/2016**

Between:
Tetali Veera Raghava Reddy ***...Decree Holder/ Plaintiff***
AND
1) Doddigarla Vijaya Kumar (died) & Others
...Judgement Debtors/ Defendants
2) Doddigarla Sarojini Hema Latha

JDr's 3 to 5:
3) Doddigarla Santhi Seela, W/o. (late) Vijay Kumar, aged 48 years, D.No. 10-1-23, Cheedilapora, Ramaraopeta, Kakinada.
4) Doddigarla Christina Saroj, D/o. (late) Vijay Kumar, aged 22 years, D.No. 10-1-23, Cheedilapora, Ramaraopeta, Kakinada.
5) Doddigarla Veronika, D/o. (late) Vijay Kumar, aged 20 years, D.No. 10-1-23, Cheedilapora, Ramaraopeta, Kakinada.

పై నెంబరు అమలు గ్రంథంలో JDrs 3 టు 5 అయిన మీకు శ్రీ కోర్టు వారు కోర్టు ద్వారా, పోస్టల్ ద్వారా Or 21, Rule 66 నోటీసులు అమలు నిమిత్తం పంపించినప్ప టికి మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై నెంబరు గల అమలు గ్రంథము **ది. 02-12-2024వ తేదీన వాయిదా అయి వున్నది.** కావున **ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై నెంబరు గల అమలు గ్రంధము మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

డా॥ మేడపాటి ధర్మారెడ్డి, Ph.D in Law
అడ్వకేట్, డో.నెం. 64-2-2
ధనలక్ష్మి నిలయం,
వాటర్ ట్యాంక్ మెయిన్ గేటు ఎదురుగా
ప్రతాప్ నగర్, కాకినాడ
సెల్: 8099505050